క్లుప్తంగా

నేడు హుండీ లెక్కింపు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం హుండీని శుక్ర వారం లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయ సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

నగదు రికవరీకి చర్యలు

చిట్యాల: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా కస్టమర్ సర్వీస్ పాయింట్(సీఎస్‌పీ) ద్వారా దుర్వినియోగమైన మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన డబ్బులను రికవరీ చేసేందుకు బ్యాంకు, సెర్ప్ అధికారు లు చర్యలు చేపట్టారు. సీఎస్‌పీ నిర్వాహకుడు వెంకటేష్ సుమారు రూ.29లక్షలకు పైగా సొమ్మును కాజేసినట్లు 'సాక్షి' దినపత్రికలో ప్రచురితం కావడంతో గురువారం పలువురు మహిళ సంఘాల ప్రతినిధులు చిట్యాలలోని ఎస్‌బీఐ వద్దకు, సెర్ప్ కార్యాలయం వద్దకు వచ్చారు. ఈ క్రమంలో సీఎస్‌పీ నిర్వాహకుడు కాజేసిన డబ్బులను రికవరీ చేసేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు బ్యాంకు, సెర్ప్ అధికారులు మహిళ సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

నేడు సీపీఎం సదస్సు

నల్లగొండ టౌన్ : డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం నల్లగొండలో నిర్వహించనున్న సద స్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటన లో కోరారు. సదస్సుకు పార్టీ రాష్ట్ర కార్యద ర్శివర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

వీధిలైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు

మునుగోడు: మునుగోడులో వీధి లైట్ల ఏర్పా టుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తన నిధుల నుంచి రూ.ఐదు లక్షలు కేటాయించారు. ఆ నిధులతో 500 వీధి లైట్లను గురువారం స్తం భాలకు వేయించారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ పూజ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, కాంగ్రెస్ నాయకులు జిట్టగోని యాదయ్య, సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

నల్లగొండ టౌన్ : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో సర్వస్వం కోల్పోయిన బాధితుల సహాయా ర్థం గురువారం నల్లగొండ పట్టణంలోని సీఐటీయూ నాయకులు విరాళాలు సేకరిం చారు. దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, సైదాచారి, కత్తుల యాదయ్య, పల్లె నగేష్, శ్రీనివాసచారి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

చండూరు (గట్టుప్పల్) : బెల్టు షాపులు నిర్వ హించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని గట్టుప్పల్ ఎస్ఐ వెంకటరెడ్డి హెచ్చరిం చారు. గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వాహకులకు గురు వారం ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు.

తహసీల్దార్‌కు వినతి

మునుగోడు: మునుగోడులో ప్రభుత్వ ఇంటర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ డీవై ఎఫ్ఐ నాయకులు గురువారం తహసీల్దార్ ఎం .నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో కట్ట లింగస్వామి, మిర్యాల భరత్ కుమార్, యసరాని వంశీకృష్ణ, సాగర్ల మల్లేష్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మర్రిగూడ: క్రిస్టియన్ ఫెయిత్ చర్చి, జాయిస్ మేరి మినిస్ట్రి బేతెల్ న్యూలైఫ్ చర్చి, ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో గురువారం మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. నిర్వా హకులు బి.కృపాదానం, రెవరెండ్ కిరణ్‌జయ రాజ్, ఇస్కిల్ల యాదగిరి, బూడిద జాన్సన్, సిరపంగి శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: అడ్లూరు గ్రామంలో నాలుగు రోజులుగా జ్వరపీడితులు ఎక్కువ కావడంతో మండల వైద్యాధికారి సూర్యశిల్ప గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. 92 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పరిశీలిం చారు. ఎంపీఓ పద్మ, కార్యదర్శి నరేందర్, సీహె చ్ఎస్ రాములమ్మ, సూపర్‌వైజర్లు మరియ, దయామణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు..

వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

తిప్పర్తి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వా లని కోరారు. ఆయన వెంట డీటీసీఓ కళ్యాణ్‌చ క్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ప్రదీప్‌బాబు తదితరులు ఉన్నారు.

బోనాల వేడుకలు

శాలిగౌరారం: శాలి లింగోటం, తుడిమిడి, చిత్త లూరు, వంగమర్తి, మాదారం, ఊట్కూరు, బం డమీదిగూడెం, జాలోనిగూడెం, రాయాంజపు రం, శాలిగౌరారం గ్రామాల్లో గురువారం బో నాల పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

ఆధునిక హంగులతో మహా ప్రస్థానం


అన్ని సౌకర్యాలతో నిర్మించిన గదులు


పరమశివుడి విగ్రహం


స్నానపు గదులు

- హిందూపూర్‌లో రూ.4.50 కోట్ల వ్యయంతో నిర్మాణం
- అందుబాటులోకి విద్యుత్ దహన వాటిక
- ప్రత్యేక ఆకర్షణగా పరమ శివుడి విగ్రహం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని హిం దూపూర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆధునిక హంగులతో మహా ప్రస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లాంటి సంపన్నులు ఉండే ప్రాంతంలో ఉండే మహా


విద్యుత్ దహనవాటిక

ప్రస్థానం వలె నల్లగొండ జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో నిర్మాణం చేపట్టడం నల్లగొండ పట్టణానికి తలమానికంగా మారిందనే చెప్పాలి. రూ.4.50 కోట్లతో నిర్మించిన మహా ప్రస్థానంలో తొలిసారిగా విద్యుత్ దహన వాటిక కూడా అందు బాటులోకి రాబోతుంది. నల్లగొండ పట్టణంలో ఇప్పటి వరకు ఎక్కడ కూడా ఇన్ని వసతులతో కూడిన మహా ప్రస్థానం లేదు. పట్టణంలో పలు చోట్ల శ్మశానవాటికలు ఉన్నా ఎక్కడ కూడా పూర్తి స్థాయి వసతులు లేకపోవడంతో చాలా ఇబ్బందు లు పడాల్సి వస్తోంది. చాలా వాటిల్లో నీటి వసతి, విద్యుత్, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి, అంత్యక్రియలు గదులు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడేవారు. మహా ప్రస్థానంలో మహిళ లు, పురుషులకు కూడా ప్రత్యేకంగా గదుల నిర్మాణం చేపట్టారు.

24 అడుగుల పరమ శివుడి విగ్రహం..

హిందూపూర్‌లో నిర్మించిన మహా ప్రస్థానం శ్మశాన వాటిక అంటే ఎవరూ నమ్మరనే చెప్పాలి. ఇందులో 24 అడుగుల ఎత్తైన పరమ శివుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మహా ప్రస్థాన నిర్మాణం చేపట్టారు. మహా ప్రస్థానం ఆవరణలో పూర్తిగా గ్రీనరీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. లోపల పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, వీధి లైట్లు, స్నానాల గదులు, స్టోర్ రూం కూడా నిర్మించారు. ఇప్పటికే పనులు 90 శాతానికి పైగా పూర్తయ్యాయి. లోపల గ్రీనరీ, మొక్కలు పెంపకం చిన్నచిన్న పను లు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయనున్నారు.

పనులు పూర్తి కావొచ్చాయి



అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మహా ప్రస్థానం పనులు దాదాపు పూర్తి కావొస్తున్నాయి. లోపల గ్రీనరీ, మొక్కలు నాటే పనులు చేపట్టాల్సి ఉంది. చిన్న, చిన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవ డానికి చర్యలు తీసుకుంటాం.

–సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

'భట్టాచార్య'కు ఘన నివాళి

నల్లగొండ టౌన్ : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుద్ధదేవ్ భట్టాచార్య మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లా డుతూ 2004 సంవత్సరంలో ముఖ్యమంత్రి హోదాలో బుద్ధదేవ్ భట్టాచార్య ఎన్జీ కళాశాల మైదానంలో జరిగిన సమరభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్‌హాషం, శంకరయ్య, పిచ్చిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, అచ్చాలు. కుంభం కృష్ణా రెడ్డి, కొండ వెంకన్న, శంకర్, నరేష్, సత్యనారాయ ణ వరుణ్, పుష్పలత పాల్గొన్నారు.

నకిరేకల్ : పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మృతి చెందడంతో ఆయన చిత్రప టానికి గురువారం నకిరేకల్ సీపీఎం కార్యాలయం లో సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కందాల ప్రమీల, రాచకొండ వెంకట్


నల్లగొండ టౌన్ : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, వంటిపాక కృష్ణ, లకపాక రాజు, గుడుగుంట్ల బుచ్చిరాములు, ఆదిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిట్యాల: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు చిట్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సిం హ, నెల్లికంటి నర్సింహ, లడే రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, చిత్రబోయిన గట్టయ్య, జిట్ట సురేష్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కనగల్ : మండల పరిధిలోని చర్లగౌరారం గ్రామా నికి చెందిన బండ్ల శేఖర్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివలీల గురువారం శేఖర్‌కు నిత్యావసర సరుకులు అందిం చి మానవత్వం చాటుకుంది. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ శేఖర్‌కు నిత్యావసర సరుకు లు అందజేయడానికి సహకరించిన డాక్టర్ దాసోజు కృష్ణమాచారి, మాధవరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా సామగ్రి వితరణ

చండూరు : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పాం పాటి మాణిక్యమ్మ–పెద్ద హనుమంతు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎన్ఆర్ఐ పాంపాటి విద్యాసాగర్ తన అన్న భాస్కర్ ద్వారా చండూరు ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విలువ గల క్రీడా సామగ్రిని గురువారం అందజేశారు. ప్రధానోపా ధ్యాయుడు ఎడ్ల భిక్షం, ఫిజికల్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, సుధీర్ బాబు, బి.సై దులు, ఎ.రాజు, మజీద్, వెంకటేష్ యాదగిరి, పి.యాదయ్య, వెంకట్‌రెడ్డి, కే.సతీష్ పాల్గొన్నారు.

జనాభా ప్రకారం నిధులు కేటాయించాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర బడ్జెట్‌లో దళితులకు జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని, ప్రైవే టురంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కేవీపీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో దళితులను పూర్తిగా విస్మరించింద న్నారు. కొండేటి శ్రీను, మానుపాటి భిక్షం, కట్టెల శివకుమార్, పరుషరాములు, తోట నర్సింహ, గాదె నర్సింహ, శివకుమార్, బొల్లు రవీందర్, బొంగరాల వెంకులు, కొండ వెంకన్న, సత్యనారాయణ, మారన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : దళితులకు అధిక నిధులు కేటాయిం చాలని కోరుతూ గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని అబేంద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యా


నల్లగొండ టౌన్ : నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

నర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో దళితులకు నిధులు కేటాయింపులో వివక్ష చూపుతోందన్నారు. కార్యక్ర మంలో వంటిపాక వెంకటేశ్వర్లు, ఆదిమల్ల సుధీర్, వంటిపాక నాగార్జున, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నల్లగొండ క్రైం : యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుం దని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. గురు వారం నల్లగొండ పట్టణంలోని కాకతీయ డిగ్రీ కళాశా లలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి గంజాయి తాగితే 6 నెలలపాటు మానవ శరీరంలోని అనేక అవయ వాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్ అంధకార మవుతుందన్నారు. కేసులు అయితే ఎలాంటి ఉద్యోగం, ఉపాధి ఉండదన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మినవారిపై, కొన్నవారిపై కేసులు నమోదు చేస్తా మన్నారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ నాగ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, సైదిరెడ్డి, మానస, యామిని, భవాని తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ కోడె అన్నారు. గురువారం స్థానిక


నల్లగొండ క్రైం : అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి


ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మాదకద్ర వ్యాల నిర్మూలనపై విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డాక్టర్ పుల్లారావు, మానసిక వైద్యురాలు డాక్టర్ సృజన, లయన్స్ క్లబ్ కార్యదర్శి పిచ్చయ్య, కోశాధికారి శంకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, అశోక్, సత్యనారాయణ, రవీందర్, రఫీల్, కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు.

పానగల్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల


నీటిని విడుదల చేస్తున్న అధికారులు, నాయకులు

నల్లగొండ రూరల్ : పానగల్లు రిజర్వాయర్ డీ–39 డిస్ట్రిబ్యూటరీ నుంచి గురువారం ఇరిగేషన్ డీఈ అంజనేయస్వామి కాంగ్రెస్ నాయకులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈ ఆం జనేయస్వామి మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ ద్వారా అన్ని చెరువులు నింపుతామని, రైతులు నీటిని వృ థా చేయవద్దని, కాల్వలను తెంపవద్దని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ కాల్వలో కంప చెట్లు, పూడిక ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం తో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మంత్రి జేసీబీలతో పూడిక తీయించి చెరువుల్లోకి నీరు సాఫీగా వెళ్లేవిధం గా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హలీం, షబ్బీర్, పెద్ది గోవర్ధన్‌గౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నోముల వాసికి డాక్టరేట్


గోళ్ల వెంకన్న

నకిరేకల్: మండలంలోని నోముల గ్రామానికి చెందిన గోళ్ల వెంకన్నకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రక టించింది. ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం విభాగానికి చెందిన డాక్టర్ బోగారపు రజని పర్యవే క్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ వేరియస్ బయో ఫర్టిలైజర్స్ ఇన్ కంపారిజన్ విత్ పర్పుల్ నాన్ సల్ఫర్ బ్యాక్టీరియల్ (పీఎన్ఎస్బీ) బయోమాస్ ఆన్ ది గ్రోత్ అండ్ ఈల్డ్ ఆఫ్ గ్రౌండ్ నట్(అరాఖీస్ హైపోజియా)' అనే అం శాలపై తాను చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు వెంకన్న తెలిపారు. వెంకన్న ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మోడల్ స్కూల్‌లో పీజీటీగా విధులు నిర్వహిస్తున్నాడు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని పలువురికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు లను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అందజేశారు. యరగండ్లపల్లి గ్రామానికి చెందిన పోలగోని యాదయ్యకు రూ.48వేలు, పోలగోని ప్రసాద్‌కు రూ.18వేలు, గొడ్డేటి వెంకటయ్యకు రూ.36వేలు, దంటు లక్ష్మ మ్మకు రూ.31వేలు, ముద్దం వెంకటయ్యకు రూ.42వేలు, ఇరగోని శ్రీనుకు రూ.21వేల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాకు లవరం అశోక్‌రెడ్డి, మాడెం జంగయ్య, జమ్ముల వెంకటేష్, సిలివేరు యాదయ్య, ఆకారపు శ్రీను, గ్యార వెంకటేష్, పోలెచిన్న పెద్దయ్య, నాగార్జున, శంకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం

కనగల్ : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పి.విష్ణుమూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.

గుంతలు పూడ్చివేత

నకిరేకల్ : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే దారిలో ఉన్న నీటి గుంతలను మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో మట్టి పోసి చదును చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ రూరల్ : తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికు లు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ సత్యనారాయణ, ఎల్లే ష్, యాదయ్య, రేణుక, లింగమ్మ, వాణి, అలివేలు, నర్సిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తమకు కనీస వేతనాలు అమలు చేయా లని కోరుతూ నకిరేకల్‌లోని ఎంపీడీఓ కార్యా లయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యం లో కార్మికులు గురువారం విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకుడు వంటిపాక వెంకటేశ్వర్లు, సంఘం అధ్య క్షుడు పల్స సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ఆదిమల్ల సుధీర్, ఎ.వెంకన్న, బీ.శ్రీని వాస్, సోమయ్య, విమల, అలివేలు పాల్గొన్నారు.

తిప్పర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో తిప్పర్తి ఎంపీడీఓ కార్యా లయం ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి భీమగాని గణేశ్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చం ద్రయ్య, మైనం మల్ల య్య, శ్రీనివాసాచారి, సైదు లు, ఖలీల్, సైదులు, చంద్రయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జీపీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేం ద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు, సీఐటీయూ మండల కన్వీనర్ పాడిచేటి సులోచన, జిల్లా కమిటీ సభ్యులు స్వప్న, కత్తుల రామలింగయ్య, పున్నంరాజు వెంకన్న, కారింగు మల్లేష్, బండారు మధు, లింగస్వామి,


నల్లగొండ రూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

పార్వతమ్మ, భాగ్యరేఖ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జీపీ కార్మికులు మండ లకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీ డీఓ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చింత పల్లి బయ్యన్న, పంచాయతీ కార్మికులు ఎండీ గౌసు ద్దీన్, ఎం.ఎల్లయ్య, నర్సింహ, సతీష్, బుచ్చి రాము లు, యాదమ్మ, కమలమ్మ, లింగమ్మ, మల్లమ్మ, శం కరమ్మ, లక్ష్మమ్మ, ఈదమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రె స్ పార్టీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. ఒక్కరోజు సమ్మెలో భాగంగా గురువారం కార్మికు లు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాల న్నారు. హనుమంతు, లింగయ్య, మంజుల, రాము లు, ముత్తమ్మ, మహేష్, నరసింహ, పద్మ, ముత్తయ్య, కృష్ణయ్య, ఎడ్ల రమణ, గ్యార దుర్గమ్మ, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని గ్రామ పంచాయతీ


నకిరేకల్ : పంచాయతీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సిబ్బంది గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యా లయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీ ఓకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మం డల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, రెడ్డిమల్ల యాదగిరి, ఎర్రగోని లింగయ్య, నూకల పెద్దమ్మ, ఎర్ర అరుణ, జలందర్, యాదయ్య, శంకర్, అండా లు, నగేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: పంచాయతీ కార్మికులు కేతేపల్లిలోని ఎం పీడీఓ కార్యాలయం ఎదుట గురువారం ఒకరోజు సమ్మె చేపట్టారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఆదిమళ్ల సుధీర్, పంచాయతీ కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి గండమళ్ళ ఆశీర్వాదం, ముక్కాల వెంకటేష్, లింగయ్య, జానయ్య, రజిత, ఆరోగ్యమ్మ, వెంకటమ్మ, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెం టనే అందజేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ప్రభుత్వాన్ని కోరారు. గురు వారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయం ఎదుట జీపీ కార్మికులు నిర్వహించిన సమ్మె లో ఆయన మాట్లాడారు. యూనియన్ మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, కొంగ నర్సింహ, దుబ్బ రవి, మంజుల, యాదయ్య, కిరణ్, ముత్తయ్య, సురేష్, అండాలు, శంకర్, యాదయ్య, లోకేష్, పాండు, శివ పాల్గొన్నారు.


మునుగోడు: సమ్మె చేస్తున్న కార్మికులు


కనగల్ మండల కేంద్రంలో..


నార్కట్‌పల్లి : వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన



నల్లగొండ కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రామగిరి(నల్లగొండ): జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని ఖండి స్తూ గురువారం నల్లగొండలోని జిల్లా కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయ వాదులు గిరి లింగయ్య, నేతి రఘుపతి, ఆదిరెడ్డి, శంకరయ్య, కీసర శ్రీనివాస్‌రెడ్డి, మామిడి ప్రమీల, అశోక్‌కుమార్, సత్తయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జనగామలో న్యాయవాద దంపతులపై జరిగిన ఘటనను ఖండిస్తూ నకిరేకల్ మున్సిపల్ కోర్టులో గురువారం రెండోరోజు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శం భయ్య, న్యాయవాదులు మనోహర్, మంగ సైదు లు, నర్సింహారెడ్డి, మల్లేషం, మురళీకృష్ణ, వెంక టనారాయణ, పాపయ్య, నాగరాజు, ఉదయ్‌కు మార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల: మండలంలోని సుంకెన పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదకొండేళ్లుగా విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయుడు చం ద్రయ్య, ఉపాధ్యాయురాలు శ్రావణి ఇటీవల బదిలీ అయ్యారు. దీంతో ఆ గ్రామంలోని అక్షర కళాభారతి ప్రతినిధులు గురు వారం ఆ ఉపాధ్యాయులను సన్మా నించారు. అదేవిధంగా బదిలీపై సుంకెనపల్లి పాఠ శాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు శాంతకు మారి, ఉపాధ్యాయురాలు వాణి, గ్రామ పం చాయతీ కార్యదర్శి అంజయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో అక్షర కళాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బాతరాజు రవీందర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఆవుల లింగస్వామి, యాకారి నరేంద ర్, విద్యా వలంటీర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, రజిత, ఆశా వర్కర్స్ సంధ్య, సుజాత, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అక్షర కళాభారతి ప్రతినిధులు

ఆర్థికసాయం అందజేత


మునుగోడు : ఆర్థికసాయం అందజేస్తున్న పున్న కైలాస్‌నేత

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన ముషం అరుణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. మిర్యాల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుం బాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఆరేళ్ల సైదులు, జిట్టాగోని యాదయ్య, సింగం గిరి, ఇటుకలపాటి మధు, పందుల సంపత్, సునీల్, సులేమాన్, పందుల అశోక్, కాటం వెం కన్న, దొమ్మటి లింగస్వామి, రెవెల్లి సైదులు, దుబ్బ రవి, పందుల ఉదయ్, యాస రాణి, దినేష్, మును గోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన నీరటి వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. కాగా శివన్నగూడ గ్రామ నీలకంఠ రామస్వామి ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.